క్లుప్తంగా

మహానందిలో పెళ్లిసందడి



పెళ్లి చేసుకునేందుకు గుడిలోకి వస్తున్న పెళ్లిజంట

మహానంది: మహానందిలో గురువారం పెళ్లి సందడి నెలకొంది. పలు ప్రాంతాలకు చెందిన వధూవరులు మహానందీశ్వరస్వామి చెంత ఒక్కటయ్యారు. దేవస్థానంలో ఆధ్వర్యంలో టీటీడీ కల్యాణ మండపంతో పాటు ప్రైవేటు కల్యాణ మండపాల్లో పెళ్లిళ్లు జరిగాయి. నూతన వధూవరులతో పాటు బంధుమిత్రులు శ్రీ కామేశ్వరీదేవి సమేత మహానందీశ్వరస్వామి వార్లను దర్శించుకుని పూజలు చేపట్టారు. ఉదయం నుంచి ఆలయంలో భక్తులరద్దీ నెలకొంది. భక్తులరద్దీకి అనుగుణంగా ఈఓ కాపు చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు.

పోషకాహారంతో ఆరోగ్యం పదిలం



పోషకాహారంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

కొత్తపల్లి: పోషకాహారంతో ఆరోగ్యం పదిలంగా ఉంటుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగేశ్వరమ్మ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీయూపీ స్పెషల్ స్కూల్‌లో పోషకాహార పక్షోత్సవాల్లో భాగంగా వివిధ రకాల వంటలతో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఆమె మాట్లాడుతూ చిన్నపిల్లలు, గర్భిణులు, బాలింతలు తప్పనిసరిగా పోషకాహారం తీసుకోవాలని సూచించారు. ఆహారంలో చిరుధాన్యాలు, కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు సమతులంగా తీసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లింగస్వామి, జీఎంఎస్‌కే భారతీదేవి తదితరులు పాల్గొన్నారు.

దత్తాత్రేయస్వామికి విశేష పూజలు



శ్రీశైలంటెంపుల్: లోకకల్యాణంకోసం దేవస్థానం గురువారం ఆలయప్రాంగణంలోని త్రిఫలవక్షం కింద వెలసిన దత్తాత్రేయస్వామికి విశేష పూజలను నిర్వహించింది. పూజాకార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజను జరిపించారు. తరువాత దత్తాత్రేయస్వామివారికి పంచామతాభిషేకం, విశేష పూజలు నిర్వహించారు.


ముగిసిన ఉరుసు



గురువు ఆధ్వర్యంలో దువా చేస్తున్న దశ్యం

మిడుతూరు: మండల పరిధిలోని ఉప్పలదడియ గ్రామంలో ఖత్‌బె రబ్బాని హైకల్ నూరాని సయ్యద్ షేక్ అబ్దుల్ ఖాదర్ జిలానీ స్వామి, శ్రీశ్రీ శ్రీ హజరత్ సయ్యద్ సుల్తాన్ షా ఖాద్రిషర్ఫి స్వాముల వారి ఉరుసు మహోత్సవాలు గురువారంతో ముగిశాయి. ఉదయం 7 గంటలకు గురు సమాధి దర్శనం, సాయంత్రం 3 గంటలకు కిస్తీ వేడుకలు వైభవంగా నిర్వహించారు.

ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు



రాజకీయ నాయకులతో మాట్లాడుతున్న సీఐ

శ్రీశైలం: సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని శ్రీశైలం సీఐ జి.ప్రసాదరావు హెచ్చరించారు. గురువారం తహసీల్దార్ గుర్రప్ప, ఎస్‌ఐ లక్ష్మణరావుతో కలిసి వివిధ రాజకీయ పార్టీల నాయకులకు అవగాహన కల్పించారు. ర్యాలీలకు అనుమతి తప్పనిసరి అని, సోషల్ మీడియాలో అనవసర పోస్టులు పెట్టవద్దని, దేవదాయ చట్టాన్ని ఉల్లంఘించొద్దని సూచించారు. ఎన్నికలు సజావుగా సాగేందుకు అందరూ సహకరించాలని కోరారు.

వాహనాల తనిఖీ



వాహనాలు తనిఖీ చేస్తున్న నాగభూషన్ యాదవ్

ఆత్మకూరు: పట్టణంలో గురువారం ఆత్మకూరు సీఐ నాగభూషన్ యాదవ్ వాహనాల తనిఖీ చేపట్టారు. సంగమేశ్వరం సర్కిల్, నంద్యాల టర్నింగ్, ఫారెస్ట్ చెక్‌పోస్టులో ఈ తనిఖీలు నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల సందర్భంగా అక్రమ డబ్బు, అక్రమ మద్యం తరలించ రాదని సూచించారు. ఎన్నికల కమిషన్ ఆదేశించిన సూచనల మేరకు అన్ని పరిమితులకు లోబడి నడుచుకోవాలన్నారు. నగదు తీసుకొని వెళ్లే వ్యక్తులు తప్పనిసరిగా తగిన ఆధారాలను వెంట పెట్టుకోవాలన్నారు.





నంద్యాలలో గురువారం జరిగిన మేమంతా సిద్ధం సభలో వైఎస్సార్‌సీపీ శ్రీశైలం ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పాచక్రపాణి రెడ్డి, నందికొట్కూరు అభ్యర్థి డాక్టర్ దారా సుధీర్‌ను ప్రజలకు పరియచం చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

మహానందీశ్వరుడికి ఏకాంతసేవ పూజలు

మహానంది: మహానందిలో కొలువైన శ్రీ కామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామి వార్లకు గురువారం రాత్రి ఏకాంతసేవ పూజలు వైభవంగా జరిగాయి. ఈఓ కాపు చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో వేదపండితులు రవిశంకర అవధాని, నాగేశ్వరశర్మ, అర్చకులు స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను విశేషంగా అలంకరించారు. స్థానిక యాగశాలలో రాత్రి ఏకాంత సేవ పూజలను శాస్త్రోక్తంగా చేపట్టారు. పూజల అనంతరం భక్తులకు స్వామి, అమ్మవార్ల ప్రసాదాలను అందించారు.

భక్తిశ్రద్ధలతో ప్రతిష్ఠ మహోత్సవం

జూపాడుబంగ్లా: మండలంలోని మండ్లెం గ్రామంలో రూ.కోటి నిధులతో నూతనంగా నిర్మించిన ఆలయంలో గురువారం శ్రీ అంబమల్లేశ్వరస్వామి, ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ముందుగా అర్చకులు వేదమంత్రాలను పఠిస్తూ మహన్యాస పారాయణ పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, యంత్రప్రతిష్ఠాపన, నేత్రోన్మలనం, కక్ష్యజ్వాల, కూస్మాండబలి, మాసబలి నిర్వహించారు. భక్తులు ఓం నమఃశివాయ అంటూ శివపంచాక్షరీ మంత్రాన్ని జపిస్తూ గర్భగుడిలో శ్రీఅంబమల్లేశ్వరస్వామి వారి విగ్రహాన్ని, ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠించారు. అనంతరం పూర్ణాహుతి, కలశస్థాపన వంటి కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రాఘవరెడ్డి దంపతులు, గ్రామపెద్దలు, భక్తులు పాల్గొన్నారు.



గర్భగుడి ఎదుట ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠిస్తున్న భక్తులు

ఎన్నికల నిబంధనలు అందరూ తెలుసుకోవాలి

పాములపాడు: ఎన్నికల నిబంధనలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని ఎంపీడీఓ సరస్వతి సచివాలయ సిబ్బందితో అన్నారు. ఎంసీసీలో భాగంగా బుధవారం మండలంలోని జూటూరు గ్రామంలో పర్యటించారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. అంతకుమునుపు గ్రామ సచివాలయంలో సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఎన్నికలకు సంబంధించిన పలు విషయాలపై సూచనలు ఇచ్చారు. హెడ్ కానిస్టేబుల్ రామేశ్వర్, పంచాయతీ కార్యదర్శి పుల్లయ్య, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

కొత్తపల్లి: మండలంలోని ఎదురుపాడు గ్రామంలో ఆలయ నిర్మాణానికి హమాలీలు విరాళాన్ని అందించారు. గ్రామంలో శ్రీ షిరిడీ సాయిబాబా దేవస్థానాన్ని నూతనంగా గ్రామపెద్దల సహాయంతో నిర్మిస్తున్నారు. అందుకు హమాలీలు లింగస్వామి, పరమేష్, శ్రీనివాసులు, వెంకటరమణ, నరేంద్ర, వినోద్, శ్రీకాంతులు విరాళంగా రూ.10016 లను ఆలయ కమిటీ మెంబర్లు కె.బాలకృష్ణ, వెంకటస్వామి, చాకలి నారాయణలకు గురువారం అందించారు. అదేవిధంగా ఏవరైన దాతలు ఉంటే ముందుకు రావాలని పిలుపు నిచ్చారు.

107 మంది పోలింగ్ సిబ్బంది నియామకం

జూపాడుబంగ్లా: సార్వత్రిక ఎన్నికల నిర్వహణ నిమిత్తం 107 మందిని ప్రిసైడింగ్, అసిస్టెంటు ప్రిసైడింగ్ అధికారులుగా ఎంపిక చేసినట్లు తహసీల్దార్ బాబూ రాజేంద్రప్రసాద్ తెలిపారు. గురువారం మండల కోడ్ ఆఫ్ కండక్టు, తహసీల్దార్ బాబూ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఉపాధ్యాయులతో పాటు మరికొంత మందిని ఎన్నికల విధుల నిర్వహణ నిమిత్తం ఎంపిక చేసినట్లు తెలిపారు. వీరికి ఈనెల 30న నందికొట్కూరు పట్టణంలోని శాంతి సినిమా థియేటర్‌కు ఎదురుగా ఉన్న షాపుత్ ఫంక్షన్‌హాలులో శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.

బుచ్చిరెడ్డి కుంటలో అక్రమ మట్టి తవ్వకాలు



బుచ్చిరెడ్డి కుంటలో మట్టిని తవ్వి ట్రాక్టర్లతో తరలిస్తున్న దృశ్యం

జూపాడుబంగ్లా: పారుమంచాల గ్రామంలోని బుచ్చిరెడ్డికుంటలో పది రోజుల నుంచి అక్రమ తవ్వకాలు చేస్తూ యథేచ్ఛగా మట్టిని విక్రయించుకుంటున్నా పట్టించుకునేనాథుడే కరువయ్యారనే విమర్శలున్నాయి. అక్రమార్కులు జేసీబీ, ప్రొక్లైన్ల సహాయంతో కుంటలోని మట్టిని తవ్వి ట్రాక్టర్లు, ట్రిప్పర్లతో తరలిస్తున్నారు. ట్రిప్పు మట్టి రూ.800ల నుంచి రూ.3వేల దాకా విక్రయించుకొని అక్రమార్కులు జేబులు నింపుకుంటున్నా మైనర్ ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు అటువైపు కన్నెత్తిచూడకపోవడంతో పలు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. బుచ్చిరెడ్డి కుంటలో అక్రమ తవ్వకాలను మైనర్ ఇరిగేషన్ ఏఈ రామ్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని సర్పంచ్ మాధవరం ప్రకాశం ఆరోపిస్తున్నారు. ఈ విషయమై ఏఈ రామ్మోహన్‌రెడ్డిని వివరణ కోరగా బుచ్చిరెడ్డి కుంటలో మట్టితవ్వకాలు చేయకుండా లస్కర్‌ను కాపలాగా ఉంచామని, ప్రస్తుతం కుంటలో ఎలాంటి తవ్వకాలు జరగడం లేదని తెలిపారు.

గ్రామ స్వరాజ్యం సాకారం

- సచివాలయాలతో పల్లె చెంతకే పాలన
- ఇంటివద్దకే సంక్షేమ పథకాలు
- వ్యయప్రయాసల్లేకుండా ఊళ్లోనే ధ్రువీకరణ పత్రాల మంజూరు
- మండల కేంద్రాలకు వెళ్లే బాధలు తప్పాయంటున్న పల్లె ప్రజలు





80బన్నూరు, తాటిపాడు గ్రామాల్లో ప్రజలకు సేవలు అందిస్తున్న సచివాలయాలు



జూపాడుబంగ్లా: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కాగానే సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి ఉన్న ఊళ్లోనే ప్రజలకు ప్రభుత్వ సేవలతో పాటు సంక్షేమ పథకాలు అందిస్తూ గ్రామస్వరాజ్యాన్ని సాకారం చేశారు. పనులన్నీ సచివాలయా ద్వారానే పూర్తవుతుండటంతో మండల కేంద్రాలకు వెళ్లే వ్యయప్రయాసలు తప్పాయని పల్లె ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నియోజకవర్గంలో 72 సచివాలయాలు..

నందికొట్కూరు నియోజకవర్గం లోని జూపాడుబంగ్లా, నందికొట్కూరు, మిడుతూరు, పగిడ్యాల, పాములపాడు, కొత్తపల్లి మండలాల్లో 77 గ్రామపంచాయతీలుండగా 72 సచివాలయాలను ఏర్పాటు చేశారు. వాటికి నూతన భవన నిర్మాణాలకోసం రూ.28.80కోట్ల నిధులు వెచ్చించారు. జూపాడుబంగ్లా మండలంలో 12 గ్రామ పంచాయతీలకు గాను 11 సచివాలయాలను ఏర్పాటు చేశారు. రూ.4.20కోట్ల నిధులను వెచ్చించి నూతన భవనాలను నిర్మిస్తున్నారు. ఉన్న ఊళ్లోనే సచివాలయాలను ఏర్పాటుచేసి ప్రజలకు సమయం వృథాకాకుండా సంక్షేమ పథకాలు ఇంటివద్దకే అందిస్తున్నారు.

సచివాలయాల ద్వారా 540 సేవలు

సచివాలయాల ద్వారా ప్రస్తుతం 540రకాల సేవలను ప్రజలకు ఉన్న ఊళ్లోనే అందిస్తున్నారు. సచివాలయాలు ఏర్పాటు చేయక ముందు కుల, ఆదాయ, మరణ, జనన, రేషన్‌కార్డు, నూతన పెన్షన్ మంజూరు ఇలా ఏదేని ధ్రువీకరణ పత్రాలు కావాలంటే రోజులు తరబడి మండల కేంద్రంలోని తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వచ్చేది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల కష్టాలను పాదయాత్రలో చూసి, ప్రజల చెంతకే పాలన అందించాలనే సంకల్పంతో గ్రామాల్లో సచివాలయాలను ఏర్పాటు చేశారు. తద్వారా సొంతూళ్లోనే ప్రజలకు కావాల్సిన ధ్రువ పత్రాలతోపాటు రేషన్‌కార్డు, పెన్షన్, వన్‌బీ, అడంగల్, ఎఫ్‌లైన్, ఎఫ్ఎంబీ, రేషన్‌కార్డులో చేర్పులు, మార్పులు, మ్యారేజ్ సర్టిఫికెట్, ఆరోగ్యశ్రీకార్డుల మంజూరు, హౌస్‌హోల్డ్ మ్యాపింగ్ తదితర 540 రకాల సేవలను ప్రజలకు అందిస్తుండగా వాటిల్లో 318 రకాల సేవలను గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకున్నారు.

ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు

అర్హులైన ప్రజలు సంక్షేమ పథకాల కోసం ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో సీఎం వలంటీరు వ్యవస్థను ఏర్పాటు చేశారు. ప్రతి 50 ఇళ్లకు ఓ వలంటీరును నియమించి అర్హులైన వారిని గుర్తించి సచివాలయాల్లో ఆన్‌లైన్‌చేసి ఇంటి వద్దకే పథకాలు అందేలా చేశారు. టీడీపీ పాలనలో ప్రజలు సంక్షేమ పథకాలను ఎలా పొందాలో ఎవరి ద్వారా పొందాలో తెలియక జన్మభూమి కమిటీల చేతుల్లో మోసపోయేవారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ఎవరికీ పైసా చెల్లించకుండా, ఎవరి వద్దకూ వెళ్లకుండా అర్హతే ప్రామాణికంగా సచివాలయాల ద్వారా అందిస్తున్నారు.

“కార్యాలయాల చుట్టూ తిరిగే బాధ తప్పింది



సచివాలయాలు ఏర్పాటు చేయకముందు అడంగల్, వన్‌బీ కావాలంటే ఎమ్మార్వో ఆఫీసు చుట్టూ తిరిగేవాళ్లం. సచివాలయాలు ఏర్పాటు చేశాక అక్కడికి వెళ్లి డబ్బులు కడితే చాలు వెంటనే అడంగల్, వన్‌బీ తీసిస్తున్నారు. పథకాల కోసం ఎవరి వద్దకూ వెళ్లాల్సిన పనిలేకుండా వలంటీర్లు వచ్చి వారే మాకు ఏఏ పథకాలు వచ్చే అవకాశం ఉందో తెలుసుకొని, వాళ్లే సచివాలయాల్లో మా వివరాలు నమోదు చేసి లబ్ధి పొందేలా చేస్తున్నారు. పనులు వదులుకొని కార్యాలయాల చుట్టూ తిరిగే బాధ తప్పింది. – మధు, జూపాడుబంగ్లా, రైతు

“మండల కేంద్రానికి వెళ్లాల్సిన పని లేదు



గతంలో ఏ చిన్న అవసరం వచ్చినా పనులు వదులుకొని సమయాన్ని వృథా చేసుకొని పగిడ్యాలలో ఉన్న ఎంపీడీఓ, ఎమ్మార్వో కార్యాలయాలకు వెళ్లాల్సివచ్చేది. సచివాలయాలు ఏర్పాటు చేశాక పగిడ్యాలకు వెళ్లే బాధలు తప్పాయి. చదువురాకపోయినా రేషన్, ఆధార్‌కార్డు తీసుకొని సచివాలయం వద్దకు వెళ్లి ఏమికావాలో చెబితే చాలు సచివాలయం సారొళ్లే దరఖాస్తులు పూర్తిచేసుకొని అవసరమైన ధ్రువపత్రాలు అందజేస్తున్నారు. – సుభాన్, ప్రాతకోట

30న ‘రన్‌ఫర్ జీసస్’

ఆత్మకూరు: పట్టణంలో ఈనెల 30వ తేదీన రన్‌ఫర్ జీసస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పాస్టర్ ఐజక్ బాబు తెలిపారు. సీఎస్‌ఐ ప్రార్థన మందిరంలో గురువారం ఏర్పాటు చేసిన పాస్టర్ల సమావేశంలో ఆయన క్రీస్తును శిలువ వేయడం, పునరుద్దానం గురించి వివరించారు. శనివారం ఉదయం ఏడుగంటలకు ఇందిరా నగర్ సీఎస్‌ఐ ప్రార్థన మందిరం నుంచి పట్టణంలోని ఏబీఎం ప్రార్థన మందిరం వరకు ర్యాలీ నిర్వహిస్తామన్నారు. పాస్టర్లు ఇస్సాక్‌బాబు, జయరాజు, సుధాకర్, రమేష్, సామేలు, గద్దల పీలోమాన్, సంపూర్ణరావు, రమేష్ ధన్‌పాల్ పాల్గొన్నారు.

దుస్తులకు నిప్పు

మహానంది: ఓ రజక కుటుంబం ఉతికేందుకు సిద్ధంగా ఉంచుకున్న బట్టలపై గుర్తు తెలియని దుండగులు పెట్రోల్ పోసి నిప్పంటించిన ఘటన గాజులపల్లెలో గురువారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన చాకలి చిన్నసుంకన్న దంపతులు బట్టలు ఉతుకుతూ జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో గాజులపల్లె గ్రామంలోని సుంకులమ్మ ఆలయం సమీపంలోని రస్తా వద్ద బట్టలను ఉతికేందుకు ఉంచుకున్నారు. ఉదయం వస్త్రాలను ఉతికేందుకు వెళ్లగా కాలిపోయిన బట్టలను చూసి ఆవేదన చెందారు.

ద్విచక్ర వాహనాల వేలం

ఆత్మకూరు: పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయంలో ఈనెల 30వ తేదీన ద్విచక్రవాహనాలను వేలం వేస్తున్నట్లు సెబ్ ఇన్‌స్పెక్టర్ మారుతీ రావు గురువారం తెలిపారు. అక్కిరాజు కాలనీలోని ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్‌లో వేలంపాట నిర్వహిస్తామన్నారు. రూ.3వేలు డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనవచ్చన్నారు. పాటదారులు తప్పనిసరిగా ఆధార్‌కార్డు తీసుకొని హాజరు కావాలని చెప్పారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఇరువర్గాలపై కేసు నమోదు

మిడుతూరు: మండలపరిధిలోని ఖాజీపేట గ్రామంలో ఓ వివాహ వేడుకలో జరిగిన చిన్నపాటి గొడవలో ఇరువర్గాలపై కేసు నమోదు చేసినట్లు ఏఎస్‌ఐ సుబ్బయ్య గురువారం తెలిపారు. ఏఎస్‌ఐ సుబ్బయ్య తెలిపిన వివరాల మేరకు 21వ తేదీ జరిగిన వివాహ వేడుకలో ఖాజీపేట గ్రామానికి చెందిన తిరుమల అనే యువకుడు మద్యం సేవించి డీజే పెట్టినప్పుడు డాన్స్ చేసే సమయంలో గొడవకు దిగాడు. ఈ విషయంపై 27వ తేదీ సాయంత్రం గ్రామంలో ఒకే కాలనీలో నివాసం ఉంటున్నవారు ఇరువర్గాలుగా విడిపోయి ఘర్షణకు దిగారు. ఈ గొడవలో బోయ వెంకటలచ్చమ్మకు, గ్రామానికి చెందిన కోడేలి నాగలచ్చమ్మ తలకు గాయాలయ్యాయి. బాధితుల ఫిర్యాదు మేరకు గ్రామంలో ఇరువర్గాలకు చెందిన 14 మందిపై కేసు నమోదు చేసినట్లు ఏఎస్‌ఐ తెలిపారు.





నంద్యాల సిద్ధం సభకు తరలివెళ్లుతున్న 10 బొల్లవరం వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, ఏబీఎం పాలెం నుంచి...,



మారుతీనగర్ నుంచి వెళ్తున్న జగనన్న అభిమానులు,



కొత్తపల్లి మండలం నుంచి....

‘మేమంతా సిద్ధం’ అంటూ..

- నంద్యాల సిద్ధం సభకు భారీగా తరలిన జనం



ప్రాతకోట నుంచి బయలుదేరుతున్న పార్టీ శ్రేణులు

మేమంతా సిద్ధం సభకు నందికొట్కూరు, శ్రీశైలం నియోజకవర్గాల నుంచి భారీ సంఖ్యలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు నంద్యాలలో నిర్వహించిన బహిరంగ సభకు తరలివెళ్లారు. గురువారం నియోజకవర్గం నుంచి 200 బస్సులు, 100 వివిధ రకాల నాలుగు చక్రాల వాహనాల్లో స్వచ్ఛందంగా బయలుదేరి వెళ్లారు. నందికొట్కూరు నుంచి వృద్ధులు, యువకులు, మహిళలు భారీ సంఖ్యలో ఏపీ శాప్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు బైరెడ్డి సిద్ధార్థరెడ్డి, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దారా సుధీర్, ఆయా మండలాల, గ్రామాల నాయకుల ఆధ్వర్యంలో సుమారు 20 వేల మంది వెళ్లారు. బస్సుల్లో, జీపుల్లో, బైక్‌ల్లో స్వచ్ఛందంగా తరలివెళ్తున్న జనాన్ని చూసి తెలుగుదేశం పార్టీ నేతల గుండెల్లో రైలు పరిగెడుతున్నాయి. – సాక్షి నెట్‌వర్క్



మహానంది మండలం నుంచి తరలివెళ్తున్న నాయకులు, అభిమానులు







సిద్ధం సభకు తరలి వెళ్తున్న నాగటూరు గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు ,80బన్నూరు ఎల్లారెడ్డి అధ్వర్యంలో నంద్యాల సిద్ధం సభకు తరలివెళ్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, తుమ్మలూరు నుంచి రామలింగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో బయలుదేరుతున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు



జూపాడుబంగ్లా నుంచి సిద్ధం సభకు తరలివెళ్తున్న యవకులు



పగిడ్యాల నుంచి సిద్ధంకు సంసిద్ధులై బయలుదేరుతున్న కార్యకర్తలు, అభిమానులు



వెలుగోడు నుంచి నంద్యాలకు వెళ్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ముఖ్యమంత్రి సభకు తరలివెళ్తున్న ఆత్మకూరు పట్టణ వైఎస్సార్‌సీపీ నాయకులు



బండిఆత్మకూరు మండలం నుంచి వెళ్తున్న నాయకులు